మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# పేదలను కడుపులో పెట్టుకుంటాం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - 52మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త :** పేదలను కడుపులో పెట్టుకుంటామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 52మంది లబ్ధిదారులకు, రూ.16,33,500 విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఇప్పటి వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 150 ఆసుపత్రులు ఉన్నాయని, త్వరలో ఇంకా 100 అదనపు ఆసుపత్రులను ఆరోగ్య శ్రీ పథకం పరిధిలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన వారు వినియోగించుకోవాలని, ఆరోగ్య శ్రీ ద్వార ఉచితంగా ఎన్నో రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్స, ఆపరేషన్లు చేస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంధాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, కౌన్సిలర్లు కాజా పాషా రషీద్ ఖాన్ తిరుమల వెంకటేష్ మోసిన్, అంజద్ , హనుమంతు, జాజి మొగ్గ నరసింహులు, హన్వాడ మండల అధ్యక్షుడు వి మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు రాములు యాదవ్, అజ్మత్ అలీ, ఫయాజ్, మోహన్ రెడ్డి, అవేజ్, అనిల్ రెడ్డి, కిషన్ నాయక్, గోపాల్, శ్రీశైలం యాదవ్ ఇమ్మడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో డిఈఓ

- సీనియార్టీ దక్కాలంటే రూ.50,000 ఇవ్వాల్సిందే
- మహబూబ్‌నగర్ డిఈఓ డిమాండ్
- ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టించిన టీచర్


డిఈఓ రవీందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7 ప్రభాతవార్త:** ఓ ఉపాధ్యాయురాలి నుంచి లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ డిఈఓ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. పదోన్నతుల సమయంలో ఒక ఉపాధ్యాయురాలు తనకు దక్కవలసిన సీనియార్టీ మరొకరికి దక్కడంతో తనకన్న జూనియర్‌కు ప్రమోషన్ ఎలా కేటాయించారనే విషయంపై డిఈఓ రవీందర్ దృష్టికి తీసుకెళ్లారు. తనకు న్యాయం చేయాలని పలుమార్లు డిఈఓను కోరగా తాను చేసేదేమీ లేదని కోర్టు నుంచి పర్మిషన్ తెచ్చుకోవాలని సూచించగా కోర్టు ఆశ్రయించి అనుమతి తెచ్చుకోవడంతో తిరిగి డిఈఓను కోరగా రెండు లక్షల రూపాయల డిమాండ్ లక్షన్నర ముట్టజెప్పడంతో ప్రమోషన్ ఇచ్చారు. తన సీనియారిటీని సరిచే యాలని డిఈఓను కోరగా కోర్టు నుంచి తెచ్చుకోవాలని చెప్పాడు. దీంతో కోర్టును ఆశ్రయించి అనుమతి తెచ్చుకున్న సదరు ఉపాధ్యాయురాలు తన భర్తతో కలిసి డీఈవోను కలిసి సీనియారిటీ సరిచేయాలని కోరింది. కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ మళ్లీ రూ.లక్ష డిమాండ్ చేయగా రూ.50,000 ఇచ్చేందుకు ఇవ్వాలని అగీకరించి పథకం ప్రకారమే ఏసీబీ అధికారులకు సమాచారం అందించడంతో గురువారం డీఈవోను రూ. 50వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పి కృష్ణ గౌడ్ తెలిపారు. అయితే గతంలోనూ డీఈవోపై పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు.

# సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి
- సమగ్ర కుటుంబ సర్వే ఆకస్మిక తనిఖీ


స్టిక్కరింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త:**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం నవాబ్‌పేట మండలం ఇప్పటూర్ కారూర్ గ్రామం,రాజాపూర్ మండల కేంద్రంలో ఇండ్ల జాబితా తయారీ ఇంటికి స్టిక్కరింగ్ వేయడం ప్రక్రియను తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్లు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియలో ప్రతి ఇంటికి వెళ్ళాలని అన్నారు. ఎన్యుమరేటర్‌లు ఇంటి నెంబర్,ఇంటి యజమాని, తదితర వివరాలను అడిగి తెలుసుకొని ఇంటికి అతికించే స్టిక్కర్ పై నమోదును పరిశీలించారు. వార్డు కోడ్,బ్లాక్ తదితర కోడ్ నెంబర్లు నమోదు చేసుకోన్న అనంతరం 9నుంచి మరోసారి ఇండ్లను సందర్శించి పూర్తి వివరాలను సేకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఎన్యుమరేటర్‌తో ఉన్న స్టిక్కర్, మ్యాప్,ఐడి కార్డ్,ఇతర ఫారంలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సర్వేకు సంబంధించి ఫారాలను, వాటిని పూరించడం, వివరాల సేకరణ తదితర అంశాలపై మరోసారి ఎన్యుమరేటర్లకు స్పష్టంగా తెలియచేశారు. కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మండల ప్రత్యేక అధికారి, బి.సి.సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ వంతెనను

# ప్రారంభించిన ఎమ్మెల్యే


వంతెనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట,నవంబరు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రం సమీపంలో రూ. 40 కోట్లతో నిర్మించిన హై లెవెల్ వంతెనను గురువారం స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామిదేవస్థానానికి వాగుదాటి వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడకుండా వంతెన నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరెందర్‌రెడ్డి, ఆర్అండ్‌బి అధికారులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుమూర్తి దేవస్థానానికి

# రూ.110కోట్లు మంజూరు

**- సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త :** కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.110 కోట్లు మంజూరు చేసింది. పేదల తిరుపతిగా పేరుగాంచిన మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామంలో స్వయంభూగా వెలసి కురుమూర్తి రాయుడిగా భక్తులకు దర్శనభాగం కలిగిస్తున్నాడు. తెలంగాణలోనే అత్యంత పేరుగాంచిన జాతరో ఒకటైన కురుమూర్తి స్వామి దేవస్థాన గుట్టపైకి వెళ్లేందుకు ఎలివేటేడ్ కారిడార్‌తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి ప్రభుత్వం - మిగతా2లో..

# నేడు ఉద్దాల మహోత్సవం

- తరలిరానున్న లక్షలాదిగా భక్తులు
- 600ల మంది పోలీసుల బందోబస్తు
- ఉత్సవానికి సర్వం సన్నద్ధం

**చిన్నచింతకుంట,నవంబరు 7 ప్రభాతవార్త :** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం నేడు జరగనుంది. తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరుని ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల వేడుకలు చిన్నచింతకుంట మండలం చిన్న వడ్డెమాన్ గ్రామం నుంచి ప్రారంభం కానున్నాయి. సంస్థానాధీశుల కాలం నాటి సంప్రదాయం ప్రకారం గ్రామంలోని ఉద్దాల కర్మాగారంలో అమావాస్య రోజు రాత్రి గంగాపూజ అనంతరం స్వామివారి పాదరక్షల తయారీ దళితులు మొదలుపెడతారు. ఉద్దాల మండపంలో పరిచిన ఊకచెట్టు వాగు ఇసుకపై అర్ధరాత్రి దాటిన అనంతరం కురుమూర్తిస్వామి, పద్మావతి దేవి అమ్మవార్ల పాదాల గుర్తుల కనుగుణంగా పాదుకల తయారీ ప్రారంభమవుతుందని పల్లె ప్రజల్లో చారిత్రక కథనం ఉంది. పద్మావతి సమేతంగా కుబేరుని అప్పు తీర్చలేక తిరుమల వీడి కృష్ణానది తీరం చేరిన శ్రీ వెంకటేశ్వరుడు కృష్ణా నదిలో సేదతీరిన అనంతరం స్వామివారి పాదాలు కందిపోకుండా కృష్ణావేణి పాదుకలు బహూకరించిందని ఆ పాదుకలనే ఉద్దాల ఉత్సవంలో ఊరేగిస్తారని మరొక కథనం, చిన్న వడ్డెమాన్ గ్రామంలో రాయలసీమ ప్రాంతం నుంచి సమకూర్చుకున్న ఆవు చర్మంతో చర్మకారులు వారం రోజులపాటు శ్రమించి స్వామివారి పాదుకలను తయారు చేస్తారు. పాదరక్షల తయారీ సందర్భంగా దళితులు ఏడు రోజుల పాటు నియమ నిష్టలతో స్వామివారి ఉద్దాల కర్మాగారంలోని నివాసముంటారు. ఉద్దాల తయారీలో చిన్న వడ్డెమాన్ గ్రామంలో 60 దళిత కుటుంబాలకు చెందినవారు పాల్గొంటారు. కార్తీకమాసం నుంచి ఏడు రోజులపాటు నియమ నిష్టలతో ఒంటిపూట భోజనం చేస్తూ పాదుకలను తయారు చేస్తారు. పాదుకలకు ఆవుచర్మం, వన్నెలాకు తగురం, పచ్చపూసలు, టెన్‌పోగులు, తగ్గి, వైనం, రేషం, పట్టు తదితర వాటితో తయారు చేస్తారు. సప్తమినాడు ఈ పాదుకలను ఊరేగింపుగా కురుమూర్తి గిరులకు చేరుస్తారు.

**అప్పంపల్లి నుంచి తలియకుండా...** అప్పంపల్లి గ్రామంలో కుమ్మరులు నియమ నిష్టలతో తలియకుండను తయారు చేసి ఊరేగింపుగా వడ్డెమాన్‌లోని ఉద్దాల కర్మాగారానికి చేర్చుతారు.


స్వామివారి ఉద్దాల మండపం


స్వామివారి పాదుకలు (ఫైల్)

**పల్లమర్రి నుంచి చాట రాక...** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో కులవృత్తులకు అవకాశం దక్కింది. స్వామివారి పాదుకలను ఉంచేందుకు చాటను పల్లమరి గ్రామంలోని మేదరులు నియమ నిష్టలతో తయారు చేస్తారు. ఉద్దాల ఉత్సవం రోజున మొదటగా పల్లమరిలోని చాటను ఊరేగింపుగా ఉద్దాల కర్మాగారానికి చేర్చుతారు.

**జాతరలో డేగకన్నుతో భద్రత...** శ్రీకురుమూర్తి స్వామి జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డేగకన్నుతో భద్రతను చేపడతామని జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉద్దాల మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు 600ల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా డీఎస్పీ తెలిపారు. ఈ ఉద్దాల ఉత్సవంలో బందోబస్తుగాను ముగ్గురు డీఎస్పీలు, 12 మంది సిఐలు, 42 మంది ఎస్సైలు,100మంది ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుళ్లు 239 పోలీసులు, 79 మహిళా పోలీసులు 121 హోంగార్డ్సు పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతరలో 100 సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జాతరలో జూదం జేబుదొంగలు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించే వారిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు ఆయన తెలిపారు.

**హనుమద్వాహనంపై దేవదేవుడు..** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీదేవి భూదేవి సమేత దేవదేవుడు హనుమద్వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు స్వామి వారి సన్నిధిలోని శ్రీదేవి భూదేవి సమేత కురుమతిస్వామి ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన పల్లకిలో ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చిన్నచింతకుంట దాసులు పల్లకిని మోయగా భక్తుల గోవిందా నామస్మరణతో కాంచన గుహ పులకంచింది. స్వామివారు హనుమద్వాహనంపై కొండ దిగువనున్న పూలమండపం వరకు మాడవీధుల్లో విహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఆలయ ఈఓ మహేశ్వర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.





**ఉత్సవానికి సర్వం సిద్ధం...** స్వామివారి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టినట్లు ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, ఛైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డిలు తెలిపారు.

# లాభాల బాట వ్యవసాయం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త:** లాభాల బాట పట్టింది తెలంగాణ వ్యవసాయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హన్వాడ మండలం, వేపూర్ గ్రామంలోని రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తూ, అందరికి అన్నం పెట్టే రైతు క్షేమంగా ఉండాలని ప్రజా ప్రభుత్వం కోరుకున్నది కాబట్టి రైతులను రుణ విముక్తులను చేసిందని ఆయన స్పష్టం చేశారు. రైతు సంతోషంగా ఉన్నప్పుడే సమాజం సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. అందుకే రైతు పండించిన పంట కొనుగోలు చేసి, 48 గంటల్లో రైతు ఖాతా లో డబ్బులు జమ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. అంతే కాకుండా రైతులకు మేలు చేయాలనే చిత్తశుద్ధి మా ప్రభుత్వానికి ఉంది కాబట్టి వారికి మద్దతు ధర కల్పించడం తో పాటు సన్నాలకు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నాం అని ఆయన చెప్పారు. ఎవరి మాటలు విన వద్దని, దళారులను నమ్మి మోసపోరాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో మీ ధన్యం అమ్ముకునే సౌలభ్యం కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామకృష్ణ, అచ్చన్న, వెంకటాద్రి, నాయకులు యాదవరెడ్డి, నవనీత, రఘు, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహులు, రవి, బొట్టు శీను, ఖాజా పాషా, సుబ్బా రెడ్డి, వెంకటయ్య, అంజిలయ్య, లక్ష్మారెడ్డి, పెంట్యా నాయక్, మండల అధికారులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

## సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,

# రాజకీయలపై సమగ్ర సర్వే నిర్వహించాలి

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 07 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాల్లో ఇళ్ల జాబితాల రూపకల్పన ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించి ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. తాడూర్ మండలం శిర్సవాడ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వేలో స్టిక్కర్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. కొప్పునూరు పర్వతాలు ఇంటికి అతికించిన స్టిక్కర్‌ను పరిశీలించి ఎన్యూమరేటర్లను సర్వే చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇళ్లకు సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డిప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందిగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ బ్రహ్మాచారి, పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.


సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్


ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

## పత్తి మద్దతు ధర కోసం

# రైతుల ఆందోళన


రైతులు ధర్నా చేస్తున్న దృశ్యం

**తెల్కపల్లి,నవంబరు 7 ప్రభాతవార్త:**పత్తి మద్దతు ధరకోసం రైతులు మండల పరిధిలోని చిన్న ముద్దునూరు సమీపంలో ఉన్న వినాయక కాటన్ మిల్లు దగ్గర గురువారం ఆందోళన నిర్వహించారు. మిల్లు దగ్గర ఉదయం నుండి పత్తిని కొనమని వేడుకుంటున్న సంబంధిత అధికారులు కనికరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు పత్తి ట్రాక్టర్లతో రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో స్థానిక ఎస్సై నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులను సముదాయించి ఆందోళన విరమింపజేశారు. రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాటన్‌మిల్లు సిసిఐ పద్ధతిలో కొనమని కోరుతున్న సిసిఐ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మేము ఉదయం నుండి ఇక్కడే పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై నరేష్ సిసిఐ సిపిఓ రోషన్‌దుబేతో రైతుల సమస్యలు పత్తి కొనుగోలు చేయాలని కోరారు. ఏ మాత్రం స్పందించకుండా సిసిఐ అధికారి అక్కడ నుండి వెళ్లిపోయాడు. కొంతమంది రైతులు కాటన్‌మిల్ దగ్గరనే ఉండిపోయారు. వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు అక్కడ జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి

# సేవలందించాలి

**వనపర్తి ఎస్పీరావుల గిరిధర్**



పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ గిరిధర్

**ఖిల్లాగణపురం నవంబరు 7 ప్రభాతవార్తత :** పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయబద్ధంగా సేవలు అందించడానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా స్టేషన్ సిబ్బంది - మిగతా2లో..

## నీటి విప్లవాన్ని సృష్టిద్దాం: మక్తల్ ఎమ్మెల్యే

**మక్తల్,నవంబరు 7 ప్రభాతవార్త :** మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందించడంతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నదని, వీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలో చేపల పెంపకాన్ని భారీగా చేపట్టి మరోసారి నీలి విప్లవాన్ని సృష్టిద్దామని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్లలో గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించిన చేప పిల్లలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను నీటిలో వదిలారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, కాంత్‌కుమార్, కోళ్ల వెంకటేష్, తిప్పన్న, భూత్పూర్ ఆనంద్ పాల్గొన్నారు.



చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

## ఓటరు నమోదుకు ప్రత్యేక డ్రైవ్

**- బూత్ స్థాయిలో ప్రత్యేక శిబిరాలు**

**- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7,ప్రభాతవార్త:** ఓటర్ గా నమోదుకు ఈ నెల 9,10 తేదీలలో బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం అని,ఓటర్ జాబితా లో తమ పేరు ఉందో ఓటర్ చెక్ చేసుకొని,ఓటర్ గా పే రు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బి.ఎల్.ఓ దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు.పోలింగ్ బూత్ లలో నవంబర్ 9,10 తేదీల్లో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని కలెక్టర్ అన్నారు.అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8తి దరఖాస్తులు బి.ఎల్.ఓ.ల దగ్గర అందు బాటు లోవుంటాయని అన్నారు. 18 సం.లు నిండిన వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస,వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని అన్నారు.



కలెక్టర్ విజయేంద్ర బోయి

## శ్రీకాంత్‌గౌడ్ అరెస్ట్ అక్రమం

**- సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్**

**మహబూబ్‌నగర్, నవంబర్ 7,ప్రభాతవార్త:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి చెందిన సర్వే 523 లోని అంధుల వికలాంగుల ఇళ్లపట్టాల విషయంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమ్ముడు శ్రీకాం త్ గౌడ్ పై అక్రమ కేసు పెట్టడం చాలా దురదృష్టకరం ఎలాంటి సాక్ష్యాదారాలు లేకుండా న్యాయ వ్యవస్థను తప్పుదోవ పట్టించి అమాయకులను బలి చేయొద్దని రాష్ట సర్పంచుల సంగం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ అన్నారు గురువారం మహబూబ్‌నగర్ జిల్లా జైల్లో ఎమ్మెల్సీ నవీ న్‌రెడ్డితో కలిసి శ్రీకాంత్ గౌడ్‌ని పరామర్శించి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా పాలన అంటూ ప్రజాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సర్పంచులలా బిల్లులు చెల్లించ కుండా ఇలాంటి దుర్మార్గమైన అక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇలాగే అన్యాయాలకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని కేసులు తమకు కొత్త కాదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులు యాదయ్య, జిల్లా సర్పంచ్‌లు యూత్ వింగ్ అధ్యక్షులు సుప్ప ప్రకాష్, బంగారి వెంకటేష్, వల్లూరి వీరేష్, నాయకు లు బాలయ్య, మల్లేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, ప్రకాష్, సర్పంచులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలో బాలింత మృతి.. బంధువుల ఆందోళన

**మక్తల్,నవంబరు 7 ప్రభాతవార్త :** మూడో కాన్పుకోసం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన నిండు గర్భిణీ ప్రసవం అనంతరం పరిస్థితి విషమించడంతో హఠాత్తుగా మృతి చెందిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన దీపిక (23)ను కర్ణాటకలోని సజ్జాపూర్‌కు చెందిన శివకు ఇచ్చి వివాహం జరిపించారు. అయితే ఇప్పటికే ఇద్దరు సంతానం కలిగి ఉన్న దీపిక మూడో కాన్పుకోసం మంగళవారం సాయంత్రం మక్తల్ ప్రభుత్వాసుపత్రిలో చేరింది. అయితే బుధవారం సాయంత్రం సాధారణ ప్రసవంలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన దీపికకు బ్లీడింగ్ ఎక్కువగా కావడంతో ఆసుపత్రి వైద్యులు నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అయితే బుధవారం రాత్రి పరిస్థితి విషమించి దీపిక మృతి చెందడంతో బంధువులు ఆసుపత్రికి బాలింత మృతదేహాన్ని తీసుకువచ్చి ఆందోళన చేపట్టారు. స్థానిక వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే దీపిక మృతి చెందిందని, తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు.



దీపిక (ఫైల్)

## క్రీడల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**జోనల్ అధికారిణి నిర్మల**

**లింగాల,నవంబరు 7 ప్రభాతవార్త :** 10వ జోనల్ క్రీడల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జోనల్ అధికారిణి నిర్మల అన్నారు. గురువారం లింగాల మండలంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పీఈటీ, పిడిలకు ప్రిన్సిపాల్‌కు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ అధికారిణి నిర్మల మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 14 వరకు లింగాల గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో 10వ జోనల్ క్రీడలు జరుగుతున్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 13 బాలుర గురుకుల పాఠశాలల నుండి 1105 మంది విద్యార్థులు ఈ జోనల్ క్రీడల్లో పాల్గొంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జోనల్ క్రీడల్లో పాల్గొనే 13 గురుకుల పాఠశాలల పీఈటీ, పిడిలకు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి, పిడి వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల పీఈటీలు, పిడిలు పాల్గొన్నారు.




జోనల్ క్రీడలపై సలహాలు, సూచనలు ఇస్తున్న జోనల్ అధికారిణి నిర్మల

## ఘాట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి**

**చిన్నచింతకుంట,నవంబరు 7 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి దేవరకద్ర ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. తాజాగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన గుట్టపైకి ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ. 110 కోట్లు మంజూరు చేస్తూ జిఓ జారీ చేయడంపై శ్రీ కురుమూర్తి స్వామి భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సంబంధించిన జిఓ కాపీని ఆర్‌అండ్‌బి చీఫ్ సెక్రెటరీ స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థాన గుట్టపైకి ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్‌రోడ్డుతో కూడిన ఘాట్ రోడ్డును మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కారిడార్ నిర్మాణంతో శ్రీ కురుమూర్తి దేవస్థానం పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకొని శరవేగంగా అభివృద్ధి చెంది దేవస్థాన పరిసర ప్రాంతాల కొత్తరూపు సంతరించుకుంటాయని ఎమ్మెల్యే తెలిపారు.



జిఓ కాపీని అందజేస్తున్న దృశ్యం

# యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దు

**- నాగర్‌కర్నూల్ జిల్లా డీఎస్పీ శ్రీనివాస్**

**- వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీఎన్ పుష్పవతి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 7 ప్రభాతవార్త:** జిల్లా యువజన మరియు క్రీడా సర్వీస్ శాఖ(మై భారత్) సహకారంతో స్వామి వివే కానంద సేవా బృందం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని పాలెం వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో యువత డ్రగ్స్ వాడ కం వలన కలిగే అనార్థాలు, జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డీఎస్పీ శ్రీనివాస్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీఎన్ పుష్పవతిలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత సరదాలు కోసం వెళ్లి డ్రగ్స్ అలవాటు చేసుకొని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ వాడటం చట్టరీత్య నేరమని, డ్రగ్స్, మద్యపానం అలవాటు వల్ల అనారోగ్యాల భారిన పడటంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతా యన్నారు. డ్రగ్స్ వాడే యువతకు పోలీస్ శాఖ కౌన్సిలింగ్ ఇస్తామ న్నారు. మహనీయులు జీవిత చరిత్రలు చదవడం వల్ల యువత మంచి మార్గంలో నడిచే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీఎన్ పుష్పవతి మాట్లాడుతూ సేవా బృందం ఆధ్వర్యంలో యువతకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత చెడు దారిన పడకుండా ఉపయోగపడుతుందన్నారు. చదువుకునే యువత డ్రగ్స్, మద్యం వాడకం వల్ల మంచి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొపెసర్ సత్యనారాయణ, జిల్లా యువజన మరియు క్రీడా శాఖాధికారి కోటానాయక్, నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య, ఎస్ఐ శ్రీనివాసులు, జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్ఐ చిన్న రాములు, సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్



డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

# ముస్లిం మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ తారిక్ అన్సారి**

**నారాయణపేట టౌన్,నవంబరు 7 ప్రభాతవార్త :** ముస్లిం మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ తారిక్ అన్సారి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎస్పీ లింగయ్య, మైనార్టీ అధికారి రషీదుతో ముస్లిం మైనార్టీ సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మైనార్టీ వారి సమస్యలపై దిశా నిర్దేశం చేసి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహిస్తున్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందించారు. ఇండ్లకు వెళ్లే సర్వే సిబ్బందికి ముస్లిం మైనార్టీ ప్రజలు సహకరించాలని కోరారు. ప్రొఫార్మా ద్వారా ముస్లిం మైనార్టీలు పొందే ప్రయోజనాలను వ్యాప్తి చేయాలని కోరగా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. సర్వే విజయవంతం అయితే ప్రభుత్వం విజయవంతం అవుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ సర్వే ద్వారి మరింత ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. మైనార్టీ వర్గాల వారు సర్వే పట్ల అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు మైనార్టీ ప్రజలకు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పీలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇంటర్మీడియట్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్య బోధన, హాస్టల్ సదుపాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మైనార్టీ విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, కళాశాల పురోగతిని సమీక్షించడానికి సందర్శించారు. మైనార్టీ సంక్షేమ అధికారి రషీద్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్‌రెడ్డితో పాటు, విద్యార్థులు సిబ్బందితో సంభాషించారు. విద్యా వాతావరణం, వనరులను మెరుగుపరిచే మార్గాల గురించి చర్చించారు. మైనార్టీ విద్యార్థులకు అవకాశాలను పెంపొందించడంలో కమిషన్ నిబద్ధతను ఆయన నొక్కి చెప్పారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విషయాలను పాటిస్తూ ఉన్నత అవకాశాలను అందుకోవాలని విద్యార్థులకు తెలియజేస్తూ నాణ్యమైన విద్యనందించడంలో కళాశాల కృషిని, సిబ్బందిని ప్రశంసించారు.



తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ తారిక్ అన్సారికి మొక్కను అందజేస్తున్న కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ తారిక్ అన్సారి

# వరికి కనీస మద్దతు ధర రూ.2320

**17తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలి**

**ఇటిక్యాల,నవంబరు 7 ప్రభాతవార్త :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, మట్టి లేకుండా శుభ్రపరిచిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి 17 శాతం తేమ ఉండేలా సన్న ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320 ధర ప్రభుత్వం కల్పిస్తుందని అలాగే సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300 ధర లభిస్తుందని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ విమల, డిఆర్‌డిఓ అడిషనల్ ప్రాజెక్ట డైరెక్టర్ నరసింహులు, డిపిఎం రామ్మూర్తి రైతులకు వివరించారు. గురువారం మండల పరిధిలోని ఐకెపి ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై మేనేజర్ విమల, తిమ్మాపురం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. వరి కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే వరిధాన్యం 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని సన్న రకానికి రూ.500ల బోనస్ ప్రభుత్వం అందజేస్తుందని అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యానికి కావలసిన మిషన్లను అందుబాటులో ఉంచుకోవాలని గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన వసతులు ఏర్పాటు చేసేలా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపిఎం కురుమన్న, దేవాదానం, సిసి బీచుపల్లి, గ్రామ మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు రవింద్రమ్మ, కళావతమ్మ, విఓ వేణుగోపాలచారి తదితరులు ఉన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిఆర్‌డిఏ జిల్లా అధికారులు



వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా సివిల్ సప్లై అధికారులు

# ఇంటింటి కుటుంబ సర్వే తీరు పరిశీలన

**ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలి.. కలెక్టర్ విజయేందిర బోయి**

**రాజాపూర్,నవంబరు 7 ప్రభాతవార్త :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో ఇంటింటి కుటుంబ సర్వే తీరు పరిశీలిస్తూ ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలని ప్రజలు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇండ్ల జాబితా తయారీ ఇంటికి స్టికరింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్లు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియలో ప్రతి ఇంటికి వెళ్లాలని అన్నారు. ఎన్యుమరేటర్‌లు ఇంటి నంబర్, ఇంటి యజమాని, తదితర వివరాలను అడిగి తెలుసుకొని ఇంటికి అతికించే స్టిక్కర్‌పై నమోదును పరిశీలిస్తూ ఇంటి యజమానులు ఈ సర్వేకు సహకరించాలన్నారు. వార్డు కోడ్, బ్లాక్ తదితర కోడ్ నంబర్లు నమోదు చేసుకున్న అనంతరం 9వ తేదీ నుండి మరోసారి ఇండ్లను సందర్శించి పూర్తి వివరాలను సేకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఎన్యుమరేటర్‌తో ఉన్న స్టిక్కర్, మ్యాప్, ఐడి కార్డు, ఇతర ఫారంలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, బిసి సంక్షేమ శాఖ అధికారిణి, ఎంపిడిఓ మచ్చేందర్, ఉపతహసిల్దార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వర్ తదితర అభిమానులు పాల్గొన్నారు.



సర్వే జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్

**రైతులు నాణ్యమైన వరిధాన్యాన్ని తీసుకువచ్చి**

# కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలి

**నారాయణపేట టౌన్,నవంబరు 7 ప్రభాతవార్త :** రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి విక్రయించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కొల్లంపల్లి, ధన్వాడలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశా రు. కొల్లంపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసి రైతులకు సన్నవడ్లకు రూ. 500ల బోనస్ ఇవ్వాలని అన్నారు. అనంతరం ధన్వాడ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ఇంతవరకు ఎంతమంది రైతులు కొనుగోలు కేంద్రానికి వరిధాన్యం తెచ్చారని అడిగారు. వరిధాన్యం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రూ. 2,320, బి గ్రేడ్ రూ. 2,300కు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని మధ్య దళారీలను ఆశ్రయించవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

**ప్రజలకు అందుబాటులో ఉండి**

## సేవలందించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాల న్నారు. ప్రజలు తమపై జరిగిన అన్యాయాలకు గాని అక్రమాలకు గాని న్యాయం కోసం స్టేషన్‌కు వస్తే వారి సమస్యలను పరిష్కరిం చడంలో బాధ్యతతో ప్రవర్తించాలన్నారు.రైతులు ఎక్కువగా బీటీ రోడ్డుపై ధాన్యాన్ని ఆరబోస్తున్నారని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవ కాశం ఉందని గ్రామాలకు వెళ్లి పోలీసు సిబ్బంది అవగాహన కల్పిం చాలన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా 24 గంటలు పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. బహిరంగంగా మద్యం సేవించకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు విషయాలు పెండింగ్లో కేసులు దర్యాప్తు వివరాలు ఎస్సై సురేష్ గౌడ్ అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రిసెప్షన్ లాకప్ టెక్నికల్ రూం పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**కురుమూర్తి దేవస్థానానికి**

## రూ.110కోట్లు మంజూరు

మొదటి పేజీ తరువాయి భాగం..

రూ.110 కోట్ల మంజూరు చేసినట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధు సూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జీవోను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి అందజేశారు. కురు మూర్తి దేవస్థానం వద్ద ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**నాణ్యమైన సరుకులు**

## సరఫరా చేయాలి

**- పీయూ రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి**



విద్యార్థినులతో మాట్లాడుతున్న పీయూ

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7, ప్రభాతవార్త;** పాల మూరు యూనివర్సిటీ మహిళా వసతి గృహాన్ని అధికారులు ఆకస్మికంగా సందర్శించారు. ఇటీవల నూతన మహిళా వసతి గృహం ప్రారంభమైనందున ఆ గదులకు నెంబర్లు కేటాయిం చి,సీనియర్ విద్యార్థులకు గదులు వెంటనే కేటాయించాలని రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి వార్డెన్లను ఆదేశించారు. గురువారం రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి వంట గదులను, వాటర్ పీఎచ్ ప్రమాణాలను, భోజనము యొక్క నాణ్యతను, గుత్తేదారులు సరఫరా చేసే సరుకుల నాణ్యతను అధికారుల తో కలిసి తనిఖీ చేశారు. నాసిరకపు సరుకులను సరఫరా చేస్తే టెండర్ రద్దుచేసి కొత్తవారికి అవకాశం ఇస్తామని అన్నా రు. అనంతరం విద్యార్థినిలతో కలిసి అధికారులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు డాక్టర్ చంద్ర కిరణ్,డాక్టర్ నూర్జహాన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ య్య,వార్డెన్లు మాధురిమోహన్, కల్పన , కేర్ టేకర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## స్వామి సేవలో కులవృత్తులదే ప్రధాన భూమిక



స్వామివారి సేవలో కులవృత్తులవారు

**చిన్నచింతకుంట,నవంబరు 7 ప్రభాతవార్త:** శ్రీకురుమూర్తి స్వామి సేవలో కులవృత్తి దారులు తరిస్తున్నారు. స్వామివారి ఉద్దాల ఉత్సవంలో కుల వృత్తులు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. పూర్వకాలం నుంచి కులవృత్తి దారులు స్వామివారిని సేవిస్తూ తమ పూర్వీకుల నుంచి వచ్చే ఆనవాయితీని కొనసా గిస్తున్నారు. అప్పంపల్లి గ్రామంలోని కుమ్మ రులు స్వామివారికి తలియకుండ తయారు చేసి తరిస్తున్నారు. స్వామివారికి పాదుకలు తయారు చేసి చర్మకారులు స్వామిని సేవిస్తూ తరిస్తున్నారు.కొండపై గలఉద్దాల మండపంలో చర్మకారులే పూజారులు. స్వామివవారి పాదుకలను ఉంచే చాట తయారీలో మేదరి కులస్తులుసేవ చేస్తూ తరిస్తున్నారు. దీపావళి అమావాస్య నుంచి నియమ నిష్టలతో స్వామివారి పాదుకలను ఉంచేందుకు చాటను తయారు చేసి తమ భక్తిని చాటుకుంటున్నారు. శ్రీకురుమూర్తి స్వామివారి కులవృత్తి దారులు సేవచేస్తూ తరిస్తున్నారు.

## ఆత్మకూరులో ముమ్మరంగా కుటుంబ సర్వే



ఐదవ వార్డులో కుటుంబ సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు నవంబరు7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఐదు ఎనిమిది తొమ్మిది వార్డులలో ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఎన్యుమరేటర్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.కుటుంబ సర్వేలో ఎలాంటి ప్రొపొచ్చాలకు తావివ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న కుటుంబ సర్వే ఆధారంగా భవిష్యత్తులో ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల అమలులో విషయంలో కానీ మరి ఇతర ప్రభుత్వ పథకాలలో గాని ప్రామాణికంగా ఉంటుందన్న విషయాన్ని ఎన్యుమరేటర్లు గుర్తించి జాగ్రత్తలు వహించాలని కమిషనర్ సూచించారు. గురువారం కొనసాగిన సర్వేలో మున్సిపల్ సిబ్బంది భూపాల్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన రైస్ మిల్లర్లు



**కొత్తకోట నవంబరు 7 ప్రభాతవార్త :** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావును గురువారం తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు గణపతి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీరేశం, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ కోశాధికారి విశ్వనాథ వెంకటరమణలు మర్యాద పూర్వకంగా అయన నివాసంలో కలిశారు. ముందుగా ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రైస్ మిల్లర్ల సమస్యలపై ఆయనకు వివరించారు. రైస్ మిల్లర్ల సమస్యలు చాలా ఉన్నాయని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అలాగే వారి సలహాలు సూచనలు స్వీకరించారు.

## వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి



కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ,నవంబరు 7 ప్రభాతవార్త:** మండలంలో ఉన్న రైతులు పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలో ఉన్న గార్లపాడు, మల్కాపూర్, పారుపల్లి, అనంతాపూర్, చంద్రాస్‌పల్లి, సూరారం, కొత్లాబాద్, వింజమూరు, అంకిళ్ల గ్రామ పంచాయతీలో సింగిల్‌విండో సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు లు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించి ఆదుకోవడం జరిగిందని తెలిపారు. కార్య క్రమంలో తహసిల్దార్ రాజగణేష్, ఎంపిడిఓ కాలప్ప, మండల వ్యవసాయ అధికారి రాంపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులువై.విద్యాసాగర్‌గౌడ్, నాయకులు సత్యపాల్‌రెడ్డి,నరసింహారెడ్డి, రవికుమార్ యాదవ్,రామస్వామి,వెంకట్‌రెడ్డి,యాదిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్,నవంబరు 7 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యాలయంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి అందజేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు ఆసుపత్రి పాలైన వారికి ప్రభుత్వం అండగా ముఖ్యమంత్రి సహాయ నిధిఇప్పుడు ఎంతగానో ఉపయోగ పడుతున్నదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎ. రవికుమార్, కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్,ఆనంద్‌గౌడ్, బిల్డర్ తాయప్ప పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు నవంబరు7 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల గుమ్మడం గ్రామంలో వానకాలం ఖరీఫ్ తెలంగాణ రాష్ట్రం చేపట్టిన రైతులు పండించిన వరి కొనుగోలు కేంద్రాలను, క్వింటాలుకు బోనస్ 500 కార్యక్రమాన్ని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం పెబ్బేరు మండలంలోని ఐకెపి సెంటర్లను ప్రారంభించిన మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్, వైస్ ఛైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్‌రెడ్డి, పెబ్బేరు మండలంలోని ప్రారంభించిన ఐకెపి కేంద్రాలు కంచిరావుపల్లి,గుమ్మడం, గుమ్మడం తండా, పాతపల్లి, చెలిమిళ్ళ, రాంపురం, కార్యక్ర మంలో చెలిమిళ్ళ మాజీ సింగిల్ విండో డైరెక్టర్‌రాములు,జిల్లాల వెంకటేశ్వర్‌రెడ్డి కురుమన్న,రాజేష్, మహిళా సంఘాల అధ్యక్షురాలు, రైతులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఆధారంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం నవంబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆధారం గ్రామంలో గురువారం వరి కొనుగోలు కేంద్రాన్ని మండల పిఎసిఎస్ అధ్యక్షులురెడ్డి ఏట మల్లయ్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్లను కవర్లపై ఆరబోయాలని సీమశాతం లేకుండా చూసుకోవాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను వారుకొంటామని చెప్పారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆధారం గ్రామం నాయకులు మున్నూరు రవికుమార్, నరేష్ ,కృష్ణయ్య, శ్రీకాంత్, మహేష్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌లు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**పెబ్బేరు నవంబరు 7 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో గురువారం రోజు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు అయ్యవారిపల్లి గ్రామంలో ఎం గోవిందు,చాకలి దేవన్న, కదిరే చరితకు సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో ఏం లక్ష్మణ్ నాయుడు, ప్రభాకర్ గౌడ్, కదిరే రాముడు, కదిరే కురుమూర్తి, ముత్త సురేష్ నాయుడు, కదిరే శేఖర్, బాలకృష్ణ, ఎల్లస్వామి, భాస్కర్, మహేందర్,బాబు, బాలరాజు, తదితరులు ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పెబ్బేరు సంత స్థలం కోసం

# రాజకీయాలకు అతీతంగా కలిసి పోరాడుదాం!

◆ వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**పెబ్బేరు నవంబరు 7 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణంలో గురువారం రోజు సంత స్థలం ప్రాంగణంలో వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ సమితి,సంత సభ్యుల ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయ సమావేశం నిర్వహించారు. పెబ్బేరు పట్టణానికి చెందిన పలు రాజకీయ పార్టీ నాయకులు,యువజన సంఘాల నాయకులు, వ్యాపార సంస్థ యజమానులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. అనంతరం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పెబ్బేరు సంత స్థలం కోసం పార్టీలను పక్కనపెట్టి రాజకీయాలకతీతంగా కలిసి పోరాడుదాం అని సంత కోసం ఆమరన నిరాహార దీక్షలకైనా వెనకాడబొమ్మని నాయకులు హెచ్చరించారు.శనివారం రోజు సంత వచ్చే ప్రజల నుంచి ప్రజాభిప్రాయ సంతకాలు సేకరించి అనంతరం పెబ్బేరు నుంచి వనపర్తి పాదయాత్ర చేసి కలెక్టర్ వినతి పత్రం ధర్నా నిర్వహిస్తామని వేణుగోపాలస్వామిఆలయ పరిరక్షణ సమితి సభ్యులు హెచ్చరించారు.త్వరలో న్యాయ నిపుణుల తోటి ఒక సమా వేశం ఏర్పాటు చేసుకొని వారి సలహాలతోటి ముందుకు వెళ్దామని ప్రముఖులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు విటన్ని సంఘాల నాయకులువేణుగోపాల స్వామి పరిరక్షణ సమితి సభ్యులు సొంత సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

◆ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలయ్య



సిపిఎం మహాసభ గోడపత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ,నవంబరు 7 ప్రభాతవార్త :** ఈ నెల 8,9 తేదీలలో జడ్చర్లలో జరిగే జిల్లా సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు సుతారి తిరుమలయ్య కార్మిక కర్షక లోకానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మండల కేంద్రమైన కోయిల్‌కొండలో సిపిఎం మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కొరకు వారి జీతాల పెంపుదల కోసం, కనీస వేతనాల అమలు కోసం ప్రజల పక్షాన సిపిఎం ముందుండి నిలబడి పోరాటం చేయడం జరుగుతుందన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న గోపాల మిత్రలు, గ్రామ పంచాయతీ,ఆశ,అంగన్‌వాడి, ఐకెపి, మధ్యాహ్న భోజన కార్మికులందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ శాఖల పరిధిలో పని చేస్తున్న కార్మికులందరికి వెంటనే కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలన్నారు.ఇసుకను ప్రభుత్వ గృహవినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. హమాలీలకు సమగ్ర చట్టం చేసి, రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లాలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, భవన నిర్మాణ కూలీలు, హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో వీరభద్ర హమాలీ సంఘం నేతలు వేపూరు శ్రీను, సాకలి రాములు, చంద్రయ్య, రాధాకృష్ణ, అక్బర్, నారాయణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన ఆలయాలను పరిరక్షించుకోవాలి

**ఉప్పునుంతల మామిళ్ళపల్లి ఆలయాలను సందర్శించిన పురావస్తు పరిశోధకులు**



ఆలయంలో పురావస్తు పరిశోధకులు శివనాగిరెడ్డి

**ఉప్పునుంతల,నవంబరు 7 ప్రభాతవార్త:** ప్రాచీన పురాతన ఆలయాలను పరిరక్షించుకోవాలని పురావస్తు శాఖ పరిశోధకులు డా. శివనాగిరెడ్డి కోరారు.గురువవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల, మామిళ్ళపల్లి ఆలయాలను సందర్శించారు. శ్రీ శివ, చెన్నకేశవ ఆలయాన్ని, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలను పురావస్తు పరిశోధకులు పరిశీలించారు.ఈ ఆలయం దాదాపు వెయ్యి ఏళ్ల క్రితం నిర్మించబడ్డ ఆలయం అని, చాలా అద్భుతంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రాచీన ఆలయాలను పరిరక్షించుకోవాలని, ఈ సందర్భంగా సూచించారు. అదే విధంగా మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని పురావస్తు పరిశోధకులు మామిళ్లపల్లి నరసింహాలయానికి కందూరు చోళ రాజైన గోకర్ణ దేవుడు క్రీ.శ.1127లో కొంత మంది భూమిని దానం చేసిన వివరాలు ఆలయ ప్రాంగణంలో ఉన్న శాసనంలో సీఈఓ డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు.ఆలయప్రాంగణంలోని గరుత్మంతుడు, చాముండి, భైరవ శిల్పాల ద్వారా శాఖలపై నున్న జయ, విజయ ద్వారా పాలకుల శిల్పాలు, వెయ్యేళ్ల చరిత్రకు అద్దం పడుతున్నాయన్నారు. ఆలయం వెలుపల గల ద్వార పాలకులపై నిర్మించిన కట్టడాలు అస్వస్థంగా నిర్మించాలని, రథశాలలోని పాతరథం శిథిల మై రాత్రి చక్రాలు అలనాటి శిల్పకళకు ప్రత్యేకంగా ఉన్నాయని, ఇంతటి చారిత్రక ప్రాధాన్యత గల శిల్పాలను పీఠాలపై భద్రపరిచి, చారిత్రక అంశాలతో శిలాఫలకాలు ఏర్పరిచి ఘనమైన వారసత్వాన్ని భావితరాలకు అందించాలని శివనాగిరెడ్డి మామిళ్ళపల్లి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డితోపాటు ఉప్పు నుంతల గ్రామస్తులు తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, కొత్త పెద్దజంగిరెడ్డి, కట్ట అనంతరెడ్డి, కట్ట ప్రభాకర్‌రెడ్డి, తిప్పర్తి అభిలాష్‌రెడ్డి, మామిళ్ళ పల్లి ఆలయ కమిటి ఛైర్మన్ రాజల్‌రావు ఉన్నారు.



ఆలయ ప్రాంగణం పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకులు

# అమరచింత నుండి వనపర్తి వరకు బస్సులు వేయాలి



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిఎంకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**అమరచింత నవంబరు 7 ప్రభాతవార్త:** అమరచింత నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి నేరుగా బస్సులు వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి ఆర్టీసీ డిఎం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ తో కలిసి అమరచింత మున్సిపల్ వైస్‌చైర్మన్ జిఎస్ గోపి మాట్లాడుతూ, గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలు మున్సిపాలిటీ ఏర్పాటుచేసిన జిల్లా కేంద్రం వనపర్తికి పోవడానికి అమరచింత నుండినేరుగా బస్సులు లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమార్లు డిఎంకు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా వనపర్తి డిఎం వేణుగోపాల్ అలాగే మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవ తీసుకొని అమరచింతకు వనపర్తి డిపో బస్సులు వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. అమరచింత నుండి నేరుగా బస్సులు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణం సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే అమరచింతకు బస్సులు వెయ్యాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బాల్ రెడ్డి పాల్గొన్నారు.

# వెండి పథకం సాధించిన విద్యార్థికి అభినందనలు



**కొత్తకోట నవంబరు 7 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలోని మినీ స్టేడియంలో జరిగిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి అండర్ 17 వూషూ పోటీలు మహబూబాబాద్ లో జరుగగా ఈ పోటీలకు మన ఉమ్మడి జిల్లాలోని కొత్తకోట నుండి విద్యార్థులు పాల్గొని చక్కని ప్రతిభ చాటి వెండి పథకాలు సాధించినట్లు క్లబ్ పౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఎస్జిఎఫ్ఐ సెక్రటరీ శారదాబాయి,జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ పాల్గొని విద్యార్థులకు మెడల్ సర్టిఫికెట్ అందించి వారిని అభినందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి యువరాజ్ వెండి పథకం సాధించారని ఈ విద్యార్థి వనపర్తి జిల్లాను కొత్తకోట నుండి పాల్గొని వెండి పథకం సాధించారని వనపర్తి జిల్లా నుంచి ఏకైక విద్యార్థి అని వారు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని వారు కొనియాడారు. ఈ విద్యార్థి గాడ్స్ ఆన్ వారియన్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ నబీ దగ్గర శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ ఉమ్మడి జిల్లా వుషూ మాస్టర్స్ మహమ్మద్ జహంగీర్ పాషా,ఖాద్రీ సలాం,హాజీ,సయ్యద్, అశ్వక్, మొహమ్మద్ సలీం, కొందూరు రమేష్,మోసిన్,జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్,ఇంతియాజ్,అంజి ను అభినందించారు.

# మాదాసి కుర్వ, కురవలను ఎస్సీలుగా నమోదు చేయొద్దు

**కృష్ణ,నవంబరు 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగాచేపడుతున్న సామాజిక,ఆర్థిక, కులగణన సర్వేలో మాదాసికురువ, మాదరి కురవలను ఎస్సీలుగా నమోదు చేయవద్దని దళిత సంఘాల నాయకులుడిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా దళిత ప్రజాసంఘాల నాయకుల పిలుపు మేరకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ దయాకర్‌రెడ్డికి మెమోరాండం అందిస్తూ తమ డిమాండ్‌ను తెలిపారు. గతంలోగతంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోమాదాసి కురువ, మాదారి కురవలు లేరని, ప్రస్తుతం ఇక్కడ ఉన్నవారంతా బిసి బి గ్రూపులోని కురువ, కురుమలుగా ఉన్నారని వఆవారికి అంటరానితనం సామాజిక ఆర్థిక వెనుకబాటుతనం లేదని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న టికె శ్రీదేవి సర్వేనిర్వహించి మరీ చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లేనటువంటి వీరు ప్రస్తుత సర్వేలో ఉమ్మడి జిల్లా వ్యా ప్తంగా ఉన్నమాదాసి కురువ మాదారి కురువలను ఎస్సీ జాబితాలో ఎక్కడ కూడా నమోదు చేయవద్దని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌యువజన సంఘం హిందూపూర్ బుశప్ప, సుభాష్, అనిల్‌కుమార్, మహదేవ్, నర్సప్ప, వెంకటేష్, అశోక్, మారెప్ప, అంజప్ప పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఉప్పునుంతల,నవంబరు 7 ప్రభాతవార్త:** నేడు అచ్చంపేట పట్టణంలో ఆర్అండ్‌బి అతిథి గృహంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు చెందిన 1970,75 సంవత్సరం బ్యాచ్‌కు చెందినపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు కంప్యూటర్ల వితరణ తదుపరి సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

**కొత్తకోట నవంబరు 7 ప్రభాతవార్త :** ఉపాధి పొందాలనుకునే నిరుద్యోగ గ్రామీణ యువతకు ట్రాక్టర్ మెకానిక్ (ట్రాక్టర్ రిపేర్ మైంటెనెన్స్) నైపుణ్య శిక్షణ6 రోజులు మదనాపురంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఇవ్వడం జరుగుతుందని మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ యాంత్రీకరణ విభాగ శాస్త్రవేత్త మస్తానయ్య అదుసూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇది యువకులకు, రైతు సోదరులకు అరుదైన అవకాశం అని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం,మదనాపురంలోని 6 రోజుల వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమము ఈ నెల 11వ తేదీ నుండి 16 వ తేదీవరకు జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రాక్టర్ భాగాలు గురించి వివరించి అందులో వచ్చిన రిపేర్ ను ఎలా చేయాలో వివిధ కంపెనీల మెకానిక్ ల చేత శిక్షణ ఇప్పించడుతుందని తెలిపారు. శిక్షణా కార్యక్రమములో ఉచిత భోజనం,వసతి, టీస్నాక్స్ ఆరురోజుల పాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో పాల్గొనదలచిన రైతులు,గ్రామీణ నిరుద్యోగ యువత కే.వి.కే మదనాపురంనకు వచ్చి పేరు నమోదు చేసుకోగలరనిమొదటి 15 మందికి మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశం వనపర్తి జిల్లా వారికి మాత్రమే ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు కేవికే మదనాపురంలో సంప్రదించాలని కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెబ్బేరు నవంబరు 7 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తెలంగాణలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపల్ పరిధిలో గల కిష్టారెడ్డి పేట చెలిమిళ్ల గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెప్మా (మహిళా సంఘం) వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గౌని ప్రమోదీని పొండేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనిఅలాగే రైతులకు ఎలాంటి నష్టం జరిగినా రైతులు కాంటపై ఫిర్యాదు చేసిన చట్టపరమైన చర్యలు ఉంటాయని మెప్మా మహిళా సంఘాలకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ,సాయినాథ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, 6 వార్డ్ ఇంచార్జ్ ధూపం సర్వేష్, నాయకులు డైరెక్టర్ రాములు, 5 వార్డ్ కౌన్సిలర్ గోపి బాబు, రమేష్‌గౌడ్,వివిధ పార్టీల నాయకులు మహిళలు, రైతులు, మెప్మాఅధికారులు, హమాలిసంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**భూత్పూర్,నవంబరు 7,ప్రభాతవార్త:** కాంగ్రెస్ కప్పెట గ్రామ కమిటీని పార్టీ నాయకులు,కార్యకర్తలు గురువారం ఎన్నుకున్నారు. కాంగ్రెస్ కప్పెట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా టి వెంకటేశ్వర్‌రెడ్డి(టీవీరెడ్డి),జనరల్ సెక్రటరీగాపిట్టల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జి యాదగిరిగౌడ్,బాలనాగయ్య,పి యాదగిరిగౌడ్, కార్యదర్శిగా కురువ శ్రీశైలం ఎన్నికైనట్లు నూతన అధ్య క్షుడు టీవీరెడ్డితెలిపారు.నూతనకమిటీని పలువురు అభినందించారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**పెబ్బేరు నవంబరు 7 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపల్ పరిధిలో మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) అండర్ 17 ,అండర్ 14 బాలుర కబడ్డీ విభాగంలో మోడల్ స్కూల్ చెందినటువంటి శ్రీకాంత్, పరశురాముడు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. వీరిని పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ నరేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ చిన్నగోపాల్,ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

## భూత్పూర్‌లో నేడు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**భూత్పూర్,నవంబరు 7,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలు శుక్రవారం భూత్పూర్ చౌరస్తాలో ఉదయం ఎనిమిదిన్నర గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌లు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.భూత్పూర్ మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొనాలని వారు కోరారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం

**పెబ్బేరు నవంబరు 7 ప్రభాతవార్త :** పెబ్బేరు పుర పట్టణంలో ప్రసిద్ధంగా పూజలు అందుకుంటున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నందు దేవాలయ అభివృద్ధికై పెబ్బేరు పుర పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డి ధర్మపత్ని శిరీష,కుమారుడు వేదాన్ష్ పుత్రికఅన్ష వారి కుటుంబ సభ్యులు బాబా వారి ఆలయమునకు 50,000 (యాభై వేల రూపాయలు) విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ విరాళంను బాబా వారి ఆలయంలో జరిగే అభివృద్ధి కార్యక్రమంలకు ఉపయోగించమని వారు సాయి సేవా సమితి సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక భజనలు

**వెల్దండ, నవంబరు 7 ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో భక్తులు కార్తీక పూజలు, భజనలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఒక్కో రోజు ఒక్కొక్కరి ఇంట్లో తమ ఇష్ట దైవాలను కొలుస్తూ కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రాత్రి వేళల్లో భజన పరులతో కలిసి పూజలను నిర్వహిస్తూ భజనలు చేస్తూ ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం రావడంతో గ్రామంలో భజనలు, పూజలతో భక్తి పారవశ్యంతో వెలుగొందుతుంది. కార్యక్రమంలో భజన పరులు నాగయ్య, వెంకటయ్య, మల్లయ్య, కుమారప్ప, శ్రీధర్, నాగులు శర్మ, వీరారెడ్డి, రంగయ్య, మురళితో పాటు తదితరులు ఉన్నారు.



భజనలు నిర్వహిస్తున్న దృశ్యం

# స్థానికపోరుకు సన్నాహాలు

- ◆ త్వరలో సర్పంచ్ ఎన్నికలు
- ◆ కసరత్తు ప్రారంభించిన అధికారులు
- ◆ ఆశావహులు ఎదురుచూపులు
- ◆ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానిదే అంతిమ నిర్ణయం
- ◆ ఉమ్మడి జిల్లాలో 1700 పంచాయతీలు, 15,276 వార్డులు




**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 7 ప్రభాతవార్త:** స్థానిక పోరుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ఇప్పటికే ముగిసిన సంగతి తెలిసిందే. దీంతో పంచాయతీ, మండల పరిషత్తుల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. ఈక్రమంలో డిసెంబర్ నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రానున్న సంక్రాంతి పండుగలోపు గ్రామాల్లో కొత్త పాలక వర్గాలు కొలువుదీరేలా కసరత్తు ప్రారంభించినట్లు ఇటీవలే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డి సైతం ప్రకటించడంతో ఆశావహుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో గతరిజర్వేషన్లే కొనసాగిస్తారా..కొత్తగా రిజర్వేషన్లు మారుస్తారా.. తదితర అంశాలపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఆయా జిల్లాల పంచాయతీ కార్యాలయాలకు ఇప్పటికే ఎన్నికల మాడ్యుల్స్,కరదీపికలు చేరాయి.

**ఆశావహుల ఎదురుచూపులు:** సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో పలువురు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రజలను మచ్చికచేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తవగా.. ప్రస్తుతం ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీల్లో పాలన సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై నిర్వహామపై తెలంగాణ ఎన్నికల కమిషనర్ పార్థసారథి కీలక అప్డేట్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. మొత్తం మూడు దశల్లో బ్యాలెట్ బాక్స్‌లతో ఎన్నికలను నిర్వహించనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల జాబితాల ఆధారంగా వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల లిస్ట్ రూపొందిస్తున్నట్లు తెలుస్తున్నది. పంచాయతీ ఎన్నికలకు ప్రవర్తనా నియమావళి (కోడ్) కఠినంగా అమలు చేయనున్నారు. స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఎస్ఈసీ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల ముసాయిదా జాబితాలను వచ్చే నెల 6న రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రచురించాలని ఆదేశించారు. తర్వాత మండల కేంద్రాలు, జిల్లా స్థాయుల్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేసి వారి సూచనలు, సలహాలు స్వీకరించాలని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ముసాయిదా జాబితాల్లో ఏవైనా తప్పులుంటే వచ్చే నెల 13న గ్రామ పంచాయతీ అధికారులు ఓటర్ల నుంచి రాతపూర్వకంగా అభ్యంతరాలు తీసుకోవాలన్నారు. ఓటర్ లిస్టు సవరణ అనంతరం వచ్చే నెల 21న తుది ఓటర్ జాబితాను ప్రచురించాలని స్పష్టం చేశారు.. ఆ తర్వాత కూడా ఏవైనా మార్పులు, చేర్పులు అవసరమైతే ఓటర్లు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల రిజిస్ట్రేషన్ అధికారికి అప్లికేషన్ పెట్టుకుంటే మార్పులు, చేర్పులతో అనుబంధ జాబితాలను విడుదల చేస్తారని చెప్పారు.

**కొత్త మండలాలు:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 1700 గ్రామ పంచాయతీలు ఉండగా 15276 వార్డులు ఉన్నాయి. ఇటీవలే ఉమ్మడి జిల్లాలో ఆరు కొత్త మండలాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

మహబూబ్‌నగర్ జిల్లా : మహ్మదాబాద్, కౌకుంట్ల
జోగుళాంబ గద్వాల : ఎర్రవల్లి
నారాయణపేట : గుండుమాల్, కొత్తపల్లి
వనపర్తి : ఏదుల

| జిల్లా | పంచాయతీలు | వార్డులు |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 441 | 3836 |
| నాగర్‌కర్నూల్ | 464 | 4140 |
| జోగుళాంబ గద్వాల | 255 | 2390 |
| వనపర్తి | 260 | 2366 |
| నారాయణపేట | 280 | 2544 |

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట పూజలు

**వెల్దండ, నవంబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీలోని తుంకి బండతాండ లో మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట పూజలు ఘనంగా కొనసాగుతున్నా యి. ఈ సందర్భంగా గురువారం విఘ్నేశ్వర పూజ, పుణ్యహవచనం, అఖండ దీపారాధన, రక్షాబంధన్, ప్రతిష్ట గణపతి, నవగ్రహ హోమం, మండపారాధనం, జలాధివాసం పూజలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా శుక్రవారం మైసమ్మ విగ్రహ యంత్ర ప్రతిష్టాపన, పూర్ణాహుమతి, మంటప ఉద్యాసనాలు, అలంకరణ, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పూజా కార్యక్రమంలో పాండునాయక్ నీల దంపతులు పాల్గొని ప్రత్యేక హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తండా వాసులు పాల్గొన్నారు.

## సదగోడు సబ్ సెంటర్‌ను సందర్శించిన వైద్య అధికారిణి


సబ్ సెంటర్‌లో రికార్డులను పరిశీలిస్తున్న వైద్యాధికారిణి డా. స్వప్న

**ఉప్పునుంతల,నవంబరు 7 ప్రభాత వార్త:** ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సదగోడు హెల్త్ సబ్ సెంటర్‌ను గురువారం స్థానిక వైద్యాధికారిణి డా. స్వప్న సందర్శిం చారు. సబ్ సెంటర్‌లో అందుతున్న వైద్యం పట్ల, సబ్‌సెంటర్ పరిధిలో ఎలాంటి జబ్బులు తలెత్తుతున్నా యని, ఫీవర్ సర్వేను ఆశా కార్యకర్తలు సమగ్రంగా నిర్వహించాలని వైద్య అధికారిణి సూచించారు. డెంగ్యూ ఫీవర్ లాంటి లక్షణాలు ఉంటే తమకు సమాచారం అందించాలని, అలాంటి వారికి తక్షణమే చికిత్సలు నిర్వహించాలని సబ్ సెంటర్ సిబ్బందికి సూచించారు. అనంతరం నిరంతరం అందిస్తున్న సేవలు, అందించబోయే వైద్యం పట్ల వారికి అవగాహన కల్పించారు. అనంతరం సబ్ సెంటర్ పరిధిలో ఉన్న అధికారులను పరిశీలించారు. వైద్యాధికారిణి డా.స్వప్నతో పాటు సూపర్‌వైజర్ ప్రభావతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఎఎన్ఎంలు కళమ్మ, లక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులకు గురి చేస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయండి


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న అధికారులు

**బిజినేపల్లి,నవంబరు 7 ప్రభాతవార్త:** విద్యార్థినులు, మహిళలను వేదింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని షీటీం హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య అన్నారు. వెలుగొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో షీటీం, పోక్సో చట్టంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. వేధింపులకు గురైన వారు షీటీంను సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచిఆకతాయిలఆట కట్టించిసమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండలజిల్లా కేంద్రాలలో షీటీంపని చేస్తుందని బాధితులు100 లేదా 8712657676 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ రామచంద్రయ్య, అధ్యాపకులు, విద్యార్థులు, భరోసా టీం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**బిజినేపల్లి,నవంబరు 7 ప్రభాతవార్త:** వెలుగొండ కాలనీ సమీపంలో దాదాపు 70 ఏళ్ల వయసు కలిగిన గుర్తు తెలి యని వృద్ధులు మృతి చెందినట్లు ఎస్సై కె. శ్రీనివాస్ తెలిపారు. అతని ఒంటిపై తెల్లని చొక్కా నల్లని పాయింట్ ధరించి ఉన్నాడని వ్యక్తిని గుర్తించినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు. శవాన్ని నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి భద్రపరచనున్నట్లు వివరించారు.

## కులగణన సర్వేతో ప్రజల జీవితాల్లో వెలుగులు

◆ మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**మక్తల్,నవంబరు7 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు కులగణనకు పూర్తిస్థాయిలో సహకరించి విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 24వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కొనసాగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో చేపట్టే కులగణన సర్వేకు 7 మండలాలు, మూడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు అందరూ ముందంజలో నిలిచి కులగ ణన సర్వేలో ప్రజలందరూ పాల్గొనేలా సహకరించాలని సూచించారు.కులగణన సర్వేకు ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరంలేదని, కేవలం ప్రతి కుటుంబానికి సంబంధించిన 65 అంశాలతో సమాచారాన్ని మాత్రమే సేకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు ఆనంద్‌గౌడ్, వద్వాట్ రవి, కావలితాయప్ప, వాకిటి శ్యాం,భూత్పూర్ చెన్నయ్య గౌడ్ పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలి : డిఎస్పీ బుర్రి శ్రీనివాస్**

**బిజినేపల్లి,నవంబరు 7 ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత డిఎస్పీ బుర్రి శ్రీనివాస్ అన్నారు. సే నో టు డ్రగ్స్ అనే అంశంపై పాలెం వ్యవసాయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదకద్రవ్యాలకు


డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్


సే నోటు డ్రగ్స్ అనే అంశంపై కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు.ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పుష్పవతి, ప్రొ॥ ఈటెల సత్యనారాయణ, సిఐ కనకయ్య, ఎస్సై కె. శ్రీనివాస్,ఎక్సైజ్ నెహ్రూయువక కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

## వర్ని హై లెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అడ్డాకుల,నవంబరు 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వర్ని ముత్యాలంపల్లి హై లెవల్ బ్రిడ్జిని గురువారం నేడు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టిన గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం కోసం రైతుల వద్ద భూమిని తీసుకుని వారికి ప్రత్యామ్నయంగా భూమిని కేటాయించకపోవడం వల్ల రైతులు కోర్టుకు వెళ్లడంతో బ్రిడ్జి పనులు నిలిచిపోయినాయి. కాంగ్రెస్ ప్రభుత్వం విషయం దృష్టిలో ఉంచుకుని సంబంధిత రైతులతో సామరస్యంగా మాట్లాడి రైతులకు ప్రత్యామ్నయంగా భూమిని కేటాయించి కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఒప్పించి కురుమూర్తి బ్రహ్మోత్సవాలలోపే బ్రిడ్జి పనులను పూర్తి చేశామని అన్నారు. ఈ మార్గం నుండి అధిక సంఖ్యలో భక్తులు కురుమూర్తి దేవస్థానానికి వెళ్లారని అన్నారు. త్వరలో బిటి రోడ్డు నిర్మాణ పనులు కూడా చేపడతామని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోటశ్రీహరి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు కె.నాగిరెడ్డి,అరవింద్‌రెడ్డి, మాజీ ఎంపిపి నాగార్జునరెడ్డి,జిల్లా డిసిసి కార్యదర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు అహ్మద్ షఫి, మార్కెట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, శరత్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ బంగారయ్య, స్థానిక మాజీ ఎంపిటిసి సత్యరెడ్డి, ముత్యాలంపల్లి, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, సుజాత, కెవిఎన్‌రెడ్డి, ఆర్ఎంబి అధికారులు మండల అధికారులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే

## పిల్లలను పనులకు తరలిస్తే కేసులు నమోదు చేస్తాం


బాలహక్కులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**లింగాల,నవంబరు 7 ప్రభాతవార్త :** బడి ఈడు పిల్లలు పాఠశాలలు మానివేసి పత్తి చేనులలో పనులకు వెళ్తున్న బాల కార్మికుల విముక్తి కల్పించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. గురువారం లింగాల మండల పరిధిలోని రాంపూర్ గేట్ దగ్గర చైల్డ్ హెల్ప్ లైన్, 1098 పోలీస్ శాఖ కోనేరు యన్‌జిఓ ఆధ్వర్యంలో పత్తి చేను పనులకు ఆటోలో తీసుకెళ్లి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పర్చారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటి ఛైర్మన్ వై. లక్ష్మణరావు కమిటి సభ్యులు ప్రసన్న, ఎల్లప్ప, లక్ష్మయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలు పాఠశాలలో ఉండాలని బడిబయట ఉండరాదని, ప్రతిరోజుపాఠశాలకు హాజరు కావాలని ఇకనుంచి పత్తి చేను పనులకు పిల్లలను తీసుకెళితే ఆటో డ్రైవర్లపై కేసు నమోదు చేస్తాని తెలిపారు.అనంతరంపిల్లలను తల్లిదండ్రులకు అప్పజెప్పారు. ఆటో డ్రైవర్లు అయూస్ లింగాల జీపు వెంకటయ్య, కోత కుంటపల్లి ఆటో రవి, గట్టు నెల్లికుదురు ఆటో ఒగ్గు భాష మగ్దుం పూర్ ట్రాక్టర్‌పై చర్యలుతీసుకోవాలని లింగాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్1098 ప్రమీల, కానిస్టేబుల్ ఉషన్న, కోనేరు సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఆంజనే యులు, అడిషనల్ కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక నిర్మూలన చట్టంపై కూలీలకు అవగాహన




**నారాయణపేట టౌన్,నవంబరు 7 ప్రభాతవార్త :** బాల కార్మిక నిర్మూలన చట్టంపై గురువారం ఉమెన్ డెవలప్‌మెంట్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ నారాయణపేట వారి ఆధ్వర్యంలో దామరగిద్ద మండలకేంద్రంలో కూలీలకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా మాట్లాడుతూ పత్తి చేళ్లకు వెళ్లే కూలీలకు,ఆటో డ్రైవర్లకు 18సంవత్సరాలలోపు పిల్లల్ని పని చేయించకూడ దన్నారు. 18 సంవత్సరాలు దాటే వరకు చదువుపై శ్రద్ధ వహించేలా చూడాలన్నా రు.బాలకార్మికులకు పనుల్లో చేర్పించుకుంటే చట్టపరమైన చర్యలుతప్పన్నారు. ఆటో లో పరిమితికి మించి ఎక్కువ మంది వెళ్ళరాదన్నారు. అలాచేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. పిల్లలు వారి హక్కులను వారు పూర్తిగా వినియోగించుకోవడానికి తగిన సహకారం తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బుగ్గప్ప, మహమూద్ ఉన్నారు.

## తహసీల్దార్‌కు వినతి



**మాగనూరు,నవంబరు 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా దళిత ప్రజాసంఘాల పిలుపు మేరకు అంబేద్కర్ యువజన సంఘం మాగనూరు ఆధ్వర్యంలో మాగనూరు మండల తహసిల్దార్‌కు అక్రమ మాదాసికురుమ కుల నమోదులను చేపట్టకూడదని విజ్ఞప్తి చేస్తూ మెమోరాండం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీలకంగా తీసుకుని నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, కులగణనలో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వేలో అంటరానితనం లేనివారు, సామాజికంగా వివక్షత ఎదుర్కొని వారిగా బిసి బి, వర్గానికి చెందిన కురుమ/కురుమ గ్రామీణప్రాంతాలలో మమ్ములను కురువలుగా పిలుస్తారు. కాబట్టి మేము ఎస్సీ జాబితాలోని మాదాసి కురుమ, మాదారి కురువ కులానికి చెందిన వారమే అని దొడ్డిదారిన ఇప్పటికి చాలామంది ఎస్సీ సర్టిఫికెట్లు పొందుతున్నారన్నారు. ప్రస్తుత సర్వేలోఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదాసి కురువ మాదారి కురువలను ఎస్సీ జాబితాలో ఎక్కడా నమోదు చేయవద్దని మండల తహసిల్దార్‌కు మెమోరాండం ద్వారా విజ్ఞప్తి చేశారను.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మాగనూరు అధ్యక్షులు సగరం రమేష్, ఉపాధ్యక్షులు మహేష్, రాఘవేంద్ర,మధు, పెద్దింటి రమేష్, లక్ష్మణ్, శంకర్, వసంత్ కుమార్ పాల్గొన్నారు.

## కులగణనలో పంచ వృత్తులను విశ్వకర్మలుగా నమోదు చేయండి

◆ విశ్వకర్మ సంఘం నాయకులు నరేంద్రచారి


మాట్లాడుతున్న విశ్వకర్మ సంఘం నాయకులు నరేంద్రచారి

**నారాయణపేట టౌన్,నవంబరు7 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే కులగణన కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రలోని మోనప్పగుట్ట దగ్గర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణన కోసం వచ్చిన అధికారులతో తప్పనిసరిగా కులము విశ్వకర్మ/ విశ్వబ్రాహ్మణగా రాయించుకోవాల్సిందిగా కోరారు.అలాగే పిల్లల క్యాస్ట్ (కులము) సర్టిఫికెట్ కూడా విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మగా ప్రతిఒక్కరు తీసుకోవాల్సిందిగామనవిచేశారు.విశ్వకర్మలు చేసేవృత్తులు కమ్మర, వడ్రంగం, కంసాలి,కంచరి, శిలులుగా ఎట్టి పరిస్థితు ల్లోనూ ఇవి రాయించుకోకూడదని ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణ సోద రీ సోదరీ మణులు గమనించి కుల గణనలో విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ మాత్రమే నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్య క్రమంలో విశ్వకర్మసంఘం నాయకులునాగేంద్రచారి,రాజప్ప చారి, రాములుచారి, శరణప్పచారి, మోహన్‌రాజ్, రఘుచారి పాల్గొన్నారు.

## ప్రజా సేవలో నిరంతరం కృషి

**నారాయణపేట టౌన్,నవంబరు 7 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనగర్ కాలనీ రెండో వార్డులో ప్రజలు పలు సమస్యలను మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన ఆమె వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.వార్డులోని ప్రధాన రోడ్డుఇబ్బందిగా ఉందని ద్విచక్ర వాహనాలు నడవడానికి ఇబ్బందికరంగా ఉందని తెలపడంతో స్పందించిన ఆమె ట్రాక్టర్‌తో మొరం తెప్పించి చదును చేయించారు.వార్డులో ఏసమస్య ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారం ఉన్న లేకున్నా ప్రజా శ్రేయస్సు ముఖ్యమన్నారు. వార్డులో ద్విచక్ర వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉన్న విషయాన్ని మాజీ కౌన్సిలర్ నారాయణమ్మ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె ట్రాక్టర్లతో మొరం తెప్పించి రోడ్డు చదును చేసి సమస్యను పర్కిరించారు. దీంతో వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు



**లింగాల,నవంబరు 7 ప్రభాతవార్త :** రాష్ట్రీయ బాల స్వస్తీయా ఆర్‌బి ఎస్‌కె ఆధ్వర్యంలో లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డా. మహతి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంగా ఉండాలని అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని, శారీరక ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు వచ్చే సంక్రమిత అసంక్రమిత వ్యాధులతో పాటు,సీజన్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి : ఎంపిడిఓ

**లింగాల,నవంబరు 7 ప్రభాతవార్త :** ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ ఆంజనేయులు కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ కులగణనలో భాగంగా గురువారం లింగాల మండల కేంద్రంలోని కుటుంబ సమగ్ర సర్వేను ఆయన పరిశీలించారు. ఎంపిడిఓ అనే స్వయంగా ఇంటింటికి సర్వే స్టిక్కర్లు అతికించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సర్వే ఎన్యుమరేటర్లకు తప్పుడు సమాచారం ఇవ్వకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ చంద్రశేఖర్, సర్వే ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.


కుటుంబ సమగ్ర సర్వేను పరిశీలిస్తున్న ఎంపిడిఓ